12 పేజీలు అరణా.

నీవానీవారు నేలా నాసా నావారు నేలా పదరా పల్లెటూరు పోదము ఓ రైతుబిడ్డ!"

జమీన్ రైతు

లోకానికి అన్నంపెట్టేది నేను-

తిండిలేక మలమల మాడి చచ్చేది నేను.- —రైతు.

సంవత్సరం చందా రు 3 — పల్లెల్లో ప్రకటన లందించాలంటే ఇదే—

సంపుటము 9 | శుక్రవారము 3—6—38. నెల్లూరు. | సంచిక 21

గంపలగూడెంలో దౌర్జన్యం

రైతునాయకుడు కొల్లి బుచ్చయ్యను ఎముకలు విరగగొట్టుట

రైతులపక్క సాక్ష్యం చెప్పినందుకు ప్రాయశ్చిత్తమా?

పి డి కి టి రా మ కో ట య్య గా రు.

28—5—38 తేదీన గంపలగూడెం కొత్తపేట యస్టేటు మైనరు జమీందారుగారు వారి గార్డియన్ గారు గంపలగూడెం కొత్తపేటు గ్రామమున్సబు ఆస్టేటు వుద్యోగియగు ఊటుకూరు సీతారామయ్య యస్టేటునౌకర్లగు కమదన రామనరసింహారావు, పాటిబండ్ల సీతయ్య యూ. క్రిష్ణయ్య, జలగం కొండయ్య, మమ్మ సాహెబు, మొదలగు నౌకర్లున్నూ, యింకా సుమారు 60 మంది పాలేర్లున్నూ, 28 వ తేదీ ఉదయమగు సరికి చిన్నపేల గ్రామంకువచ్చిరి. వెల్పుల చిన్నయ్య స్థలం లో యిల్లువేయుటకు సుమారు 50 మంది క్రరలు త్రవ్వకొని, చిన్నయ్య యింటిలోని వారిని బయటకురానీయండా నిర్బంధించి యిల్లువేసిరి. యింటి స్థలంనుగూర్చి 20-5-38 జమీన్ రైతు 29-5-38 వాహినీపత్రికలలో వివరంలు చూడదగును.

గ్రామంలోనికి జమీందారుగారు యీలా జన సమూహముతో వచ్చుటనుచూచి గ్రామములో యేమి ప్రమాదం జరుగునోయని గ్రామమున్సబు గారు పోలీసులకు రిపోర్టుచేయగా పోలీసువారు వచ్చుసరికి 50 మంది క్రరలు త్రవ్వకొని వెల్పుల చిన్నయ్యస్థలములో యిల్లువేయుచుండ వుండిరి. పోలీసువారు యిరుపార్టీలవద్దను స్టేటుమెంటులను వ్రాసుకొని వెళ్లిపోయిరి.

పోలీసువారు వచ్చుటకుముందుమా వచ్చివెళ్లిన తర్వాతకూడా యీ తాగుబోతు రౌడీలు గ్రామంలోనివారిని బూతులు తిట్టుచూ కొంపలు తగులబెట్టెదమని కేకలువేయుచూ గ్రామము చుట్టూ తిరుగుచుండిరి.

29 వ తేదీ ఉదయంనుండి గ్రామమునకు ... గ్రామము లోనివారు రైతుకు వెళ్లకుండగాను రైటువారు గ్రామములోనికి రాకుండా యీరౌడీలు కాపలా కాయుచుండిరి.

ఆరాత్రి సుమారు 8 గంటలనుండి అందరు తాగి గ్రామము చివరనున్న మాలపల్లెవద్దనుండి బయట కనపడినవారిని కనపడినట్లు కొట్టుచూ సుమారు 10 మందిని కొట్టినతర్వాత కొల్లి బుచ్చయ్యగారి యింటివద్దకువచ్చి లోపలనున్న బుచ్చయ్యగారిని పట్టుకొని విపరీతముగా కొట్టుటచే చెయ్యివిరిగి శరీరమంతయూ బలమగు దెబ్బలు తగిలినవి. తర్వాత గ్రామస్తులు 200 మందివచ్చి శ్రీ బుచ్చయ్యగారిని తిరువూరు ఆసుపత్రికి తీసుకొనివెళ్లినారు. బుచ్చయ్యగారు ఆసుపత్రియందు చికిత్సపొందుచూ కదల మెదలలేని స్థితిలో నున్నారు.

ఆరాత్రియే శ్రీయుత కొలుసు పేటి రామారావుగారిని మరికొందరిని కొట్టుటకు వారియిండ్లవద్ద మనుష్యులను కాపలావుంచిరి. రామారావుగారు తప్ప మిగిలిన వారిందరును ఆరాత్రియే ఎలాగో తప్పించుకొని తిరువూరుచేరిరి. రామారావుగారు మాత్రం బయటకు వచ్చుటకు వీలులేకనందున 30 తేది సాయంత్రం తిరువూరు డిప్యూటీతహశీల్దారుగారు బెజవాడ డిప్యూటీపోలీసు సూపరింటెండెంటుగారు వెళ్లి రామారావుగారిని తిరువూరు నకు తీసుకొనివచ్చిరి. చిన్నపేల గ్రామములో అల్లరులు జరుగకుండా తేలరాయనపేగాను కొందరు పోలీసులను కాపలాయుంచిరి.

జమీందారుగారు యిట్టి అల్లరులు చేయించి ప్రజలను కొట్టించుట రైతులు జమీందారీ విచారణ కమిటీయెదుట సాక్ష్యం యిచ్చుట, రహదారులు, ... గురించి ప్రభుత్వోద్యోగులకు అర్జీ లిచ్చుట తెలుపుకొనినందుకే.

అటవీ పరిపాలన.

మంత్రులు చేయవలసిన సంస్కరణలు.

చెగిరెడ్డి బాలిరెడ్డిగారు.

మాఫీ పర్మిట్లు.

ఎరువాకు, కట్టె, కంప ఆక్ రిజర్వులలో నుండి, మా షరాదార్లపై తెచ్చుకొనుటకు యీ మధ్య వసతులు కల్పించారు. కాని చట్టము, వుద్యోగులకిచ్చు గిరంతుకె అధికారములవల్ల దాని లాభము రైతులు పొందలేకున్నారు. ఆక్ రిజర్వులలో తెచ్చినమా, రిజర్వులో తెచ్చినాడని కేసు పెట్టితే దానికి విచారణ సాక్ష్యాలుండవు. గార్డు, వాచర్లు చెప్పినదే వేదం. ఇంటిదగ్గర నైనా పట్టుకొని చేయవచ్చును. రైతు దానిని అన్యాయమని రుజావు చేసికోవలెనంటే కోర్టుకెక్కాలి. ఒక వేళ, రైతు రుజావుపరచి తాననిర్దోషియని కోర్టువారు తీర్పిచ్చినమా, ఫారెస్టు సబార్డినేట్లకేలాటి బదనాయముండదు. పైగా వీరిని బత్తాలలో బహూకరిస్తారు. ఈ విధంగా నిరంకుశత్వము చలాయించుచున్నారు. ఫారెస్టు వుద్యోగులు ఈ కష్టాలకు, ఖర్చులకు భయపడి రైతులు లంచా లిచ్చి తప్పించుకొనజూచెదరు. ఇవన్నీ అట్లుండ నిచ్చి, మాఫీదారాదార్లు యిచ్చుటకు తహసీలుదారుకే పాక్కుంది. రైతు, యెంతో దూరానవుండు తాలూకాఫీసు కెళ్ళాలనంటే: అదొక పెద్ద ప్రయత్నం. వెళ్ళినపుడు అక్కడ తహశీలుదారు లేకపోవుటయో, వుండినా, వెంటనే యివ్వకపోవుటయో, బంట్రోతులకు, గుమస్తాలకు లంచాలు ఇన్నిటకులోనగావాల, అభ్యర్థ్యం అష్టకష్టములు తెచ్చుకున్నాపడి దానికి 1 రోజు గడువుంటుంది. రైతు పరగ్రామాలకెళ్ళి పర్మిట్లు తెచ్చుకొనుట శక్తికి మించినపని. కాబట్టి అన్నిరకము లైన పర్మిట్లు స్థానికంగా, గ్రామోద్యోగియే లమ్మేటట్లు చేయవలరాదా.

పెంటలు.

పెంటలు అవసర పవస్తానము, దూరపు అడవులలోనికి మేయుటకు వెళ్లి ప్రతిదినమూ స్వగ్రామానికి వచ్చిపోవుచుండుట, కష్టమౌగనుక అక్కడనే పరుండ బెట్టెదరు. కానికే పెంట యుంచుట... ఈ పెంట స్థలాలు కొన్ని నిర్ణయించారు. ఆ ప్రదేశములలో తప్ప మరెచ్చటను పరుండబెట్టరాదను. నిర్ణీత స్థలములలో పరుండబెట్టుట కైనమా, కొంత డబ్బు చెల్లించి పర్మిట్లు పొందాలి. కొన్ని ప్రాంతాలలో గడ్డి దట్టంగా యుండును. కొన్నిచోట్ల యుండదు. దగ్గరగా గడ్డి దొరకని గ్రామాలవారు పశువులను, దూరముగా తోలుకెళ్లి మేపుకొని రావలసినదే. తప్పనిసరి, యగుచో మరియొక పర్మిటేల!

గొర్రెల మందలు, స్వాభావికంగా తమంతట తామే దారిన పోజాలవు. దారి తీయుటకు మేకలు బందినగానీ అవి పోవు. నడువవు. గనుక ప్రతి మందకూ అనగా 100 గొర్రెలకు 4,5 మేకలైనా తప్పని సరిగా వుండాలి.

అడవి దగ్గర ప్రాంతాల వారైనప్పటికి మంద లతో, అడవి యున్న ప్రదు కర్ష నొంత్సిన రొమల చెట్టుల క్రిందనుండి గొర్రెలు బయటికిరావు. పెద్ద వర్షాలు కురిస్తే, దారిలో వాగులు, వంకలు పారుచుండును. కొండలమీద ప్రవాహములు నిలువలు యిల్లరండా తరవేగముతో పారుచుండును. అట్టి వేళల మందను రాత్రి అంతా అడవిలోనే ఉంచ వలసి వచ్చిన, అటుల యుంచిన కేసు. ఒక వేళ చిన్న వర్షమై ప్రవాహాలు, గొప్పవి కానప్పటికీ నీటిలో గొర్రెలు తమంతట తామే దిగుటకు సాహసించవు దారి తీయుటకు మేకలు కావాల్సిందే. గనుక ప్రతి 100 గొర్రెలకు 5 మేకలను పోనిచ్చేటట్లు చట్టాన్ని సవరించాలి. అవసరమై రాను తిర్లేని పరిస్థితులలో రిజర్వులో మందలు నిలిపితే కేసు తయారాదు. ఇదొక పాక్కుగా నిర్ణయించుట ప్రభుత్వ ధర్మము.

చిల్లర ఫలసాయము.

చిల్లర ఫలసాయమనగా, చింతపండు, సారాపప్పు, తేనె, విప్పకొమ్మలు, వెలగకాయలు, తాటి ముంజలు, కుంకుడుకాయలు, వుసిరికకాయలు మొదలగునవి, వీటన్నిటిని కంట్రాక్టు చేస్తారు. అటవీ... పల్లాలవారైన చెంచులు, ... వుండినమొదల, ... చేయుచున్నారు. ...

మీద కొరవ రిన పశిలోపన కాలంలోనూ ...



కుబేరా ఫిలిమ్సువారి భక్తమార్కండేయలో చిత్రకారుడు టి.వి.యస్. శర్మ, ఆర్టు డైరెక్టరు క్రింద యమలోక గుహాద్వారము తయారైనది. కుడివైపు డైరెక్టరు చిత్రపు నారాయణమూర్తి, యడమప్రక్క ఆర్టుడైరెక్టరు టి. వి. యస్. శర్మ వున్నారు.

రాయలసీమ క్షామనివారణ దినము.

రాయలసీమలో యీ యేడుకూడా గొప్ప క్షామము వచ్చినది పారపర్యంగా వస్తున్న యీ క్షామముతో రాయలసీమ నానాటికి తీసికట్టు స్థితిలోనికి వస్తున్నది లక్షలకొలది ప్రజలు కూడు గుడ్డ లేక అల్లాడుచున్నారు. లక్షోప లక్షల పశుసముదాయము గడ్డి గాదము లేక, రొండి రొమ్ములు బాళ్ళతో కృశించిపోవుచున్నవి.

ప్రజాప్రభుత్వమున కాంగ్రెసు నాయకులు కూడ యీ దుర్భరపరిస్థితులు సహింపరానివి పుంగనూరులో జరిగిన రాయలసీమ మహాసభ వారు యీ విషయమై మూడు తీర్మానములను గావించినారు. రాష్ట్రకాంగ్రెసుపక్షముతాలూకా ప్రకటన గావించినారు. యీ రెండును సమంజసమయిన విషయాలు. ఈ నెల 8 నుండి 15 వరకు కాంగ్రెసు రైతు, కూలీ యువజన సంఘములవారు తమశక్తికొలది ధన, ధాన్య, గడ్డి, గుడ్డలసహాయము చేసి శాశ్వత క్షామనివారణ సాధనమైన తుంగభద్ర, పెన్నారు, కుముద్వతి, పాపఘ్ని ప్రాజెక్టులను వెంటనే కట్టించవలసినదిగ తీర్మానములు చేసి పంపప్రార్థితులు.

కే. వి. రామకృష్ణ యం. ఏ బి ఎల్. ఏ.
డి. యస్. వల్లభరావు.
పి. తిమ్మారెడ్డి.

రాయలసీమ యువకులకు సూచన.

కే. వి. రామకృష్ణ యం. ఎ., బి. యల్.

కృష్ణజిల్లా, అంగలూరులో "అభినవసాహేత" రేపల్లె శ్రీరాములుగారు ఆయుర్వేద పశువైద్య కళాశాలనుకొని 8 సంవత్సరములనుండి దిగ్విజయముగ నిర్వహించుచున్నారు. కళాశాలలో శక్తి యుక్తులైన పెక్కురు విద్యార్థులు నేడుపున్నంలమున పశువైద్యులయి, స్వతంత్ర జీవనోపాధి గలవారై యున్నారు. చాలమంది గృహస్థులు, పెక్కు స్థానికసంస్థలు వీరినుదికికి ప్రోత్సాహం చిరి. పాలకులు రెండుమూడు వందల రూపాయలు గ్రాంటు నిచ్చుచున్నారు. "మానవసేవ మాధవసేవ" అనుటసేవ అంకితమైనది. పశువైద్యము చేస్తుకొన్న యువకులకు స్వామి కార్యము, స్వకార్యము కలసివచ్చును గనుక యువకులందరు వెంటనే పశువైద్య కళాశాలకు వెళ్ళి పశుసేవ గావింతురని ఆశించుచున్నాడను. తిండి పార్థ్యములు లేనలకు అందుబాటులో యుండులాగున చౌకగా యేర్పాటులుచేశారు. ఆకళాశాలలో శక్తివైన యువకులకు స్థానికసంస్థలు విరాళములనిచ్చి, ప్రోత్సహించుటకు ప్రభుత్వ మనుమతించినది. నిరుద్యోగులకు యువకులకిది చక్కని అవకాశము. జాతీయవిద్యను, జాతీయ స్వతంత్రాభిలాష ప్రజ్వరిల్లుచుండు యీ రోజులలో యువకులు, ముఖ్యంగా రాయలసీమ యువకుల్ మహోత్కర్ష ఈసుణమును పోగొట్టుకొనకుందురుగాక.

బెజవాడ మున్సిపాలిటి

పి. రాజగోపాలాచారిగారు ఛేర్మనుగను, పోలవరపు గణపతిరావుగారు వైస్ ఛేర్మనుగను, కాంగ్రెసు అభ్యర్థులుగ నిర్ణయింప బడుదురని భావించు చున్నారు.

* * *

అహమ్మదాబాదులో అసహాయోద్యమము శాసనోల్లంఘన దినములలో ప్రభుత్వము భూములను స్వాధీనపరచుకొని వాటిని యితరుల కమ్మివేసిరి. ఇపుడు ప్రభుత్వమువారినుండి భూములను మరల పుచ్చుకొని ఎవరివద్దనుండి స్వాధీనపరచుకొనిరో వారికే మరల నిచ్చివేయ నిశ్చయించిరి.

* * *

ప్రభుత్వ కళాశాలలలో హరిజన విద్యార్థులిచ్చు జీతములలో తగ్గింపుచేయు సూచనలను గురించి ప్రభుత్వంవారు ఆలోచించుచున్నారని తెలియుచున్నది.

సంయుక్త రాష్ట్రంలో జమీందారుల ప్రతిఘటన

కమ్యూనిస్టుప్రచారమునుఅరికట్టవలెనట

ఈ నెల 29 తేదిన సంయుక్తరాష్ట్ర జమీందారుల మహాసభ జరిగెను. క్రింది తీర్మానములు గావించబడెను.

జమీందారు లందరును ఐక్యమై సోషలిజము వ్యాపింపజేయు కాంగ్రెసు కార్యక్రమములను ఎదుర్కొనవలెననిరి.

జమీందారీ పద్ధతి నిర్మూలించుటకు గాను కాంగ్రెసు చేయుచున్న ప్రయత్నములను భగ్నము చేయవలె ననిరి.

కాంగ్రెసు వాలంటీర్లు జమీందారులకు [illegible] [illegible] [illegible] జమీందారులలో [illegible] [illegible] వలయుననిరి.

[illegible] జమీందారులు [illegible] త్యాగము [illegible] సిద్ధముగా నుండవలెననిరి.

ప్రజలు [illegible] [illegible]

[illegible]

[illegible] [illegible] [illegible] ననిరి.

టెనన్సీ బిల్లు వంటి శాసనములు గావించుట తరుణ యుక్తము కొదని [illegible] [illegible] ననిరి.

ఈ చట్టములు వ్యవహారమును ప్రోగుచేయుటకు బదులు నాశనము చేయుననిరి.

కాంగ్రెసువారు సామ్యవాద సిద్ధాంతముల ప్రకారము పరిపాలన చేయుచున్నారనియు, జమీందారుల ఆస్తులు వదలుకొని కూలి పని చేసుకొని బ్రతుకమనుచున్నారనియు తెలిపిరి.

జమీందారులు టెనన్సీ బిల్లు నెదిరింపవలెననిరి.

కాంగ్రెసు ప్రభుత్వము వచ్చినప్పటి నుండియు జమీందారుల నాశ్యలు జరుగుట నిరసించిరి.

వానపాముల మిడిల్ స్కూల్ హెడ్ మాస్టరును తొలగించుట.

కృష్ణజిల్లా గుడివాడ తాలూకా వానపాముల గ్రామములో శ్రీ వెంకటాద్రి అప్పారావు బహద్దూర్ జమీందారువారి అధ్వర్యంక్రింద 12 సంవత్సరములనుండి ఒక మిడిల్ స్కూల్ నడుపబడుచున్నది. హెడ్ మాస్టరుగారు కడు సమర్థతగా నిర్వహించుచుండిరి. కాని ఎందులకో అకస్మాత్తుగా వీరిని తొలగించబడిరి. వీరిని మరల నియమింపవలసినదిగా గ్రామస్థులు, యితరులు మనవిచేసుకొనుచున్నారని తెలియుచున్నారు. ప్రజాభిప్రాయాన్ని జమీందారుగారు ఆలకిస్తారో లేదో చూడాలి.

—ఒక విలేఖరి.

పంచాయతీల సంస్కరణ.

[illegible] పంచాయతీ [illegible] తీర్మానముల [illegible] గ్రామ [illegible] విశేషముగ వృద్ధిపరచి, సంస్కరించవలసిన ప్రభుత్వంవారు తమ [illegible] ఆలోచించెదరని తెలియుచున్నది.

* * *



"మాలపిల్ల"లో మాలపిల్ల శల్లిగా నటించుచున్న గంగారత్నంగారు"

సర్కారు, జమీందారి భూమిశిస్తు పోలికలు

ఎస్టేటులాండు ఆక్టు రైతు పురోభివృద్ధికి భంగకరము.

అగస్త్యరాజు సుబ్బరాయుడుగారు.

(గత సంచిక తరువాయి)

జమీందారి భూమిశిస్తు

జమీందార్లు గవర్నమెంటువారి భూమి గుత్తదార్లు. మొదట యీస్టు ఇండియా కంపెనీవారు ఈరాష్ట్రమును వంగదేశ పాలనలోకి తీసుకొని కొన్ని గ్రామ సమూహముల కొక శాశ్వతశిస్తు యేర్పరచి దానిని ప్రతి సంవత్సరము జమాబందిపరచి తమకు చెల్లించుటకును హామీదారుని దానికి గు ఘన్నను వ్యవసాయదారులపై భాగించి తీసుకొనవచ్చునని మొదటిబాగాగల అధికారముల నొసగుచు 1802 సం॥ 25 నంబరు రెగ్యులేషన్ చేసినారు. ఆ పర్మెనెంటు సెటిల్మెంటును పురస్కరించుకొని సృష్టింపబడిన ఈ జమీందార్లు ఆయాప్రాంతముల భూమి భూస్వాములుగ పరిగణింపబడిరి. తర్వాత ప్రభుత్వపు ఉత్తరువులు అహోదను స్థిరపరచబడినవి. ఆ యేర్పాటుల సమయములో భూమి సాగుచేయు రైతులకు గల హక్కులను గురించిగాని ఆరామముల గురించిగాని వారిపై విధింపబడు శిస్తుల విషయమునగాని ఎట్టి విచారణ జరుగలేదు. ఆంగ్లదేశమందలి భూస్వాములవలెనే ఈ రాష్ట్రపు జమీందార్లు గణింపబడిరి. స్వాధీనపుహక్కు కొనసాగు కాలపరిమాణముల గురించిగాని శిస్తుల గురించిగాని రైతులకు తమకిష్టమగు యేర్పాటు లొనర్చుటకు జమీందారున కధికారము యివ్వబడినది. దానివలన అతడు రైతులకు శిస్తు నిర్ణయించి పుచ్చుకొనుటయందు నిరంకుశుడయ్యెను. మరియును ప్రపంచమందు 1/4 భాగము పరిపాలించు బ్రిటిషు రాజ్యములలోని రాజ్యాంగవేత్తలు అవలంబించిన భూమిశిస్తువిధాన సంస్కరణములైనను న్యాయముగా వ్యవసాయకులందరికి వర్తింపజేసినచో ఒక విధమైన ధర్మముండెడిది. అట్లుగాక జమీన్ రైతుల ఈ సంస్కరణములనుండి తొలగించుటచే వారు జమీందారుల అదుపు ఆజ్ఞలలో మెలగి విపన్నులైనారు. వారి శిస్తులను గురించి 1902 సం॥ జనవరి నెల 16 తేదిన గవర్నరు జనరలుగారు ప్రకటించిన భూమి శిస్తు విధానమను గ్రంథమున 3 అధ్యాయం (52 పే) 113 పేజి వుండిట్లుగలదు.

“జమీందారి ప్రదేశములలో వసూలుచేయు పన్నులు దగ్గిరవున్న సర్కారు భూములలో వసూలు చేయబడె శిస్తులతో పోల్చి చూచినచో అవి తరుచుగా మిక్కిలి హెచ్చుగాయున్నవి. ఒక జమీందారిలో మాగాణి యకరం 1 కి రు 45 ఉన్న తోటపయిర్ల నేలకు యకరం 1 కి రు 15 గలవు. ఇవి మిక్కిలి హెచ్చురేట్లు అయినప్పటికి చెల్లింపబడుచునేయున్నవి. మరియు తమలపాకులకు యకరం 1 కి రు 32 వంతున చెల్లుచున్నవి. ప్రక్కనయున్న మూడు జిల్లాలలో మాగాణిరేట్లు యకరం 1 కి రు 10, 8, 7-8-0 గా నున్నవి. గోదావరిజిల్లా డెల్టా జమీందారి భూములలో వరిపైరుకు యకరం 1 కి రు 25, 30 వరకు జమీందారిశిస్తున్నూ సర్కారు నీటి తీరువా రైతు చెల్లించుచున్నారు. ఈ పన్నులు న్యాయమైనవని బోర్డువారు చెప్పజాలకుగా చెల్లించదగినవని చెల్లింపబడుచున్నవి”

అని వ్రాయబడియున్నది. గవర్నమెంటువారిట్లు జమీన్ శిస్తులు క్రమమైనవి కావని చెల్లించదగినవనుటలో వ్యాఖ్యానములేదు. ఈరాష్ట్రమున 0/71 వంతు భూమి జమీన్ రైతులవల్ల సాగుచు శిస్తు చెల్లించబడుచున్నది. అయితే ధాన్యముల ధరలు హెచ్చినను బంగారము (నాణెము మారకము) తెలుపట్టిన్ని శిస్తులు భారమైనవి కావనుట ఆలోచనలేని వాదమైయున్నది.

[illegible] ధాన్యముల వెలలు పెరుగుటను విచారించుటకుగాను 1910 సంవత్సరములో యేర్పడిన “దాలింగుటన్ స్మిత్తు” కమిటీ వారుకూడా యిట్లు వ్రాసిరి.

“తాము పండించు ధాన్యములకు ధరలు హెచ్చుటవల్ల స్వంతభూముల వ్యవసాయము చేసికొనలేక మక్తాలకు వ్యవసాయముచేయు 1-67 మిలియనుల యుండియూ రైతులలో తమ ఖర్చులకు పోగా అమ్ముటకు ధాన్యము మిగిల్చుకొనువారు మాత్రమే లాభము పొందగలరు. వీరుకూడా తమ అవసరములకు బట్టలు మొదలగు దిగుమతి సరకులలో పెరుగు అధికధరలకు సమాధానము చెప్పవలసియున్నది. వ్యవసాయకుడు సహజముగా పంటమీదమీద ధాన్యరూపకమున వసూలు యిచ్చు పద్ధతిని ముందుగా అవ్వాశేయును. అట్టి వారికి ధరలు హెచ్చుటవల్ల యెట్టి లాభమురాదు. పెట్టుబడిదారు మాత్రమే లాభము పొందును. పండించినపంట తీరయాత్రకే సరిపడు అదనముగా మిగులని రైతులకు హెచ్చుధరలవల్ల యేమి ప్రయోజనముండదు” అని తమ నివేదికయందు తెలిపిరి.

ఇక నాణెముల విషయమై 1925 సం॥ రూపాయి విలువ 16 పెన్సులనుండి 18 పెన్సులకు చేయడం (రూపాయి 15 నుండి రు 13 లకు తగ్గడం) ప్రస్తుతం అకాలను 22-8-0 హెచ్చించి పెన్సులను తగ్గించడము ఈలాటి నాణెముల మార్పువల్ల ఇతరదేశముల యెగుమతి దిగుమతి ధరల వ్యత్యాసములకు కారణమై జీవనోపాధికి కావలసిన వస్తువుల సేకరించుటయందు ప్రజ లపారమయిన నష్టముల పాలగుచున్నారు.

మద్రాసు రాజధానిలో జమీందారి భూమి విక్రయమగుట కష్టము. అందుచే భూమికి రైతువారి గ్రామములలో భూమికంటే విలువ చాలా తక్కువ. అని రాష్ట్రీయ బ్యాంకింగు సంఘము వారు తమ నివేదికయందు తెలిపిరి. ఈ విషయమున (Royal Commission on Agriculture) 1. వ్యవసాయమునకు ఆరోగ్యమునకు అమిత సంబంధముగలదు. హుక్కరము, శాలా హాజము, జాడ్యములు వ్యవసాయదారుని తగినంత ఆహారములేనందున శక్తిహీనునిగా జేయుచున్నది. అందుచేత తని ఆహారమును గురించి నివసించు పరిసరముల గురించి విచారింపవలెను.

అని తమ నివేదికయందు సూచించిరి.

కావున వ్యవసాయానికి కడుపునిండా ఆహారము లేని రైతు నలింపుకేని మహాసూనులలో యెంత జమీందారీ శిస్తు భాగముగా యివ్వవచ్చునో యూహింపవలెను.

ఇట్టి దీనదశకు హేతువు జమీందారి శిస్తులు దుర్భరముగా వున్నవి.

1865 సం॥ మద్రాసు రెంటు రికవరీ ఆక్టు పట్టా ముచ్చిలికాలు వ్రాసుకోవలయునని రైతు చేసిన మనవులపై పన్ను వసూలు చేయరాదని మాత్రమే విధించెనుగాని రైతుకు భూస్వామికి గల ప్రధాన హక్కు పరిష్కరించ లేదు. కాలు హాయిదా తీరుతోడనే రైతును తొలగించుటతో ఆకమగావించిన మనవ్యతకు పరిహారమైన నొసగలేయునను బాధ్యతమైన జమీందారుకు విధించలేదు. ఇట్టి పరిస్థితులనుబట్టి మద్రాసు హైకోర్టు జడ్జీలు రైతులను భూమినుంచి వెడలించుటను సందర్భానుసారం బాలకరకు నిరోధించుచు వచ్చిరిగాని జమీందార్లు రైతులకు బెదరించి వారి యిష్టానుసారం శిస్తులు హెచ్చించుచుండిరి. అందుచే మద్రాసులాండు ఆక్టు అను [illegible] శిస్తులు ప్రత్యేక పద్ధతులలోని విన్నపములనున్నవి. ఇక జమీన్ రైతులను ఉక్కుకోములలో ప్రవేశింపజేసిన 1908 ఎస్టేటులాండు ఆక్టు ఎంతవరకువారి పురోభివృద్ధికి తోడ్పడినదో కొంతవిమర్శింతము. ఈ ఆక్టు లోపభూయిష్టముగా యున్నది. ఇది అమలుకు రాబడిన 1 సంవత్సరమునకు కొన్ని లోపములు బయలు పడినవి. హైకోర్టువారి యొక్కయు, రివెన్యూ బోర్డువారియొక్కయు, ఉత్తర్వులను గమనించి గవర్నమెంటువారు 1913 సం॥ ప్రాంతమున సవరణచట్టము పెట్టిరిగాని జర్మని మహాసంగ్రామ సందర్భమున నాయత్నము విరమింపబడెను. 1922-24 సంవత్సరములలో తిరిగి సవరణలు బయటికివచ్చెను. ఉపసంఘముకూడా యేర్పడెను. 1928 సంవత్సరమున సవరణచట్టము తయారు అయ్యెను. దానికేమి చర్యలేదు. అసలుచట్టమును ననుసరించి భూమిపై స్థిరకట్టడములు (గృహములు మొదలగునవి) నిర్మించి సాగుబడి యోగ్యత చెడగొట్టినయెడల రైతును తొలగించుటకు వీలుకలదు. కొన్ని సందర్భములలో శిస్తుబాకీలకుకూడా రైతులను భూమినుంచి వెళ్లగొట్టే అధికారము జమీందారుకు గలదు. అసలు ఫలసాయములో నెం 0/60 లేక 0/70 వంతులు శిస్తుగాపోతే జమీందారీ రైతులకు Estate land Act వల్ల కల్పింపబడిన శాశ్వతహక్కు నామమాత్రమేయగును.

మరిరాను ఈచట్టము అమలులోకి రాక పూర్వము జమీందారు వసూలు చేయుచున్న శిస్తులు న్యాయమైనవనే భావముతో సంగీకరించి అమలు జరుపబడుచున్నవి. ఇట్టి భావము కేవలము నిరాధారము. జమీందారి గ్రామములలో ఒకొకదానికొకటి సంబంధములేని భూములశిస్తు రేట్లుగలవు. ధాన్యరూపకమైన హాసం శిస్తులు కూడా రొఖముగా మార్చుటకు అధికారములేదు. అట్లు మార్చినను కూడా చట్టమువలన రైతుకు న్యాయముకలుగుట అసాధ్యము. ఇం ఆ న్యాయపుశిస్తులు అమలునందున్నవి ధరలు పెరిగినవని 20 సం॥ లకొకమారు నాటికి 12½ వంతున హెచ్చించుటకు చట్టమువలన అధికారము గలదు.

ఇది యిట్లుండినను చెట్లపన్ను, ఫారెస్టుఫీజు, మరి అస్పష్టమగు రుసుములు మొదలగునవి శిస్తు బాకీలలో చేర్చి, పరిస్థితులప్పటికంటె దుర్భరముగా జేసిరి. అనావృష్టివలనగాని అతివృష్టివలనగాని, మీదలు వర్షాలవల్ల పంటల్లు నశించినప్పటికి ఆసంవత్సరము శిస్తు మాఫుచేయుమని కోరుటకు జమీన్ రైతుకు చట్టమనుమతించుటలేదు. ఈవిషయమై ఋణనివారణ సంఘమువారు స్పష్టముగ వెల్లడించి యీ అక్రమము గురించి సవరింపవలెనని యున్నదని ప్రకటించిరి.



ప్రతివస్తువుమీదను మా ట్రేడ్ మార్కు
V. T. N. గుర్తుండును.

ఋణ నివారణచట్టము.

కొలది ప్రతులు మాత్రమే కలవు.

హైకోర్టు అడ్వొకేటు చీమలకొండ వెంకట దీక్షితులు గారిచే తెనుగున సరియైనటర్జుమా - అందని అనుబంధిన 44 పేజీలుగల చిన్నపుస్తకము.

వెల 2 అణాలు మాత్రమే
పోస్టేజి ప్రత్యేకము.

25 పుస్తకములు కొన్నవారికి నాల్గవ వంతు కమీషనివ్వబడును.

దిగువ ప్రదేశములలో దొరకును.

1. వెంకటగిరి — టీక రామనాథం
2. నెల్లూరు — జమీన్ రైతు ప్రెస్
3. సూళూరుపేట—లవిసెట్టి వీరాస్వామిశెట్టి

మేనేజరు,
జమీన్ రైతు, నెల్లూరు.

మదన కామేశ్వర లేహ్యాం



ఇది మిక్కిలి వీర్య వృద్ధిని, బలమును కలిగించుటలో యుత్తమ మందు. మేహము, నిశ్శక్తి, నిస్సత్తువ, శుక్లనష్టము, మొదలగు వాటిని ఖండించి, ధాతువృద్ధిని కలిగించుటలో అమోఘమయినది. 2 దబ్బీలు వాడును.

20 తులముల డబ్బీ రు 1—4—0.
వి. పి. 0—7—0 కార్డ్లుగు యిచ్చెదం.

పి. శి. వి. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిచెర్ల, నెల్లూరు జిల్లా.

మహాత్ముని ప్రసాదము

“పుంసత్వ ఖర్జూరపు కాయలు”
“అమృతవల్లి”

నపుంసకత్వమును తొలగించి యింద్రియమును పుష్టిపరచి, శీఘ్రస్ఖలనము నివారించి అంగమునకు నరములకు శక్తియిచ్చి పుంటుకొలది స్త్రీలతోరమింప శక్తియిచ్చును. 32 కాయలు అమృతవల్లిసహా రు 6-0-0 పోస్టుఖర్చు సహా.

రాజవైద్య H. M. కమాండ్ర
కార్యాలయం, గుంటూరుజిల్లా.

జమీందారీ పెత్తనము.

—ఆచార్య రంగా,



మదనపల్లి ఆంధ్రరైతాంగ విద్యాలయమందు జమీందారీ పెత్తనం గురించి ఆచార్య రంగాగారు క్రింది విధంగా తెల్పిరి:—

ఇది పూర్వకాలములో ఎప్పుడో ప్రజలు చిన్నచిన్న సంఘాలుగా గొర్రెల కాపరులుగా పిమ్మట వ్యవసాయకులుగా తరువాత పౌరులుగా బయలుదేరుతూ వచ్చినరోజులలో బానిసల సహాయంతో పెద్దపెద్ద భూఖండాలను స్వంతము చేసుకొని వాటికి సామంత భూస్వాములుగా బయలుదేరి ఆర్థికరాజకీయ పెత్తనాన్ని సాగించినవారితో బయలుదేరింది. వివిధదేశాలలో వివిధయుగాలలో యీపెత్తనము బయలుదేరి విజృంభించినది. మొత్తంమీద అన్నిచోట్ల దీనికి ఒకేవిధమగు కొన్ని ముఖ్యలక్షణాలు కలవు. (1) వీరు తమ భూఖండాలలో శాంతిని భద్రపరచాల. అందులకు పోలీసులను పెట్టుకోవాలి (2) వీరె కోర్టులు. (3) వీరికి పన్నులువేసే అధికారంకలదు వీరిసైన్యంకే పెత్తందార్లకు అవసరమైనప్పుడు సహాయపడుటకు సైన్యాలను నిలపవలెను. (4) అందరు సైనికులను పోషించుటకు సులభముకాదు గనుక కొందరకు భూములను యిచ్చి వాటిని సాగుచేసుకుంటూ పిలిచినప్పుడు యుద్ధానికి రావాలన్నారు. (5) యుద్ధాలలో ఓడింపబడినవారు కొనబడినవార్లు వీరి సంతతివారు బానిసలుగా ఉంచుకొనబడిరి. (6) వీరికి యిష్టమైనవారిని ఉపప్రభువులుగా నిర్ణయించుకొనుచుండిరి.

వీరిలో రాటుపడివున్న మరొక మూలా గలదు వారు పౌరోహితులు. వారికికూడా భూములమీద శిస్తులువసూలుచేసేవానికి అధికారము (Title) ఉండేది. మన దేశంలో యిలాంటివారికి కొంతభూములిచ్చి వాటిమీద శిస్తు వసూలుచేసుకొనే హక్కునిచ్చిరి. క్రమంగా వీరుకూడా కొంతవరకు సామంత భూస్వాములయిరి. అయితే యీపద్ధతి కొన్ని కొన్ని దేశాలలో ముఖ్యంగా వ్యవసాయము విరివిగా పెరిగిపోవుటచే భూస్వామ్యము పొందినరైతాంగము బయలుదేరిన తరువాతనే అంటేవారి వారిమీద పీల్చబడుతుండేదేవి. ఈ విధానము పెరుగుతున్న అన్నిరాజ్యాలలోను బయలుదేరుటకు ముఖ్యకారణము.

రైతులు విస్తీర్ణమైన భూభాగం మీదను జమీందారు పెద్దగున్న రాజ్యం పెత్తనాన్ని స్థిరపరచుకోవాలంటే ఈ సామంత భూస్వామ్య పెత్తనము తప్పనిసరి అవుతుండేది.

ఈ సామంత భూస్వామ్యములమీద రాజులు వారిమీద చక్రవర్తులు బయలుదేరారు అందువల్ల క్రమక్రమంగా సామ్రాజ్యాలు రాష్ట్ర రాజ్యాల మధ్య పరస్పరయుద్ధాలు మాటిమాటికి చెలరేగుచుండా చేయుటకు వీలుకలిగినది. కనుకనే యీ పెత్తనం (సామంత భూస్వామ్య పెత్తనం) అప్పటికి ఉపయోగమయింది.

పశ్చిమ వర్తకమైపు తిరుగుటచే సామ్రాజ్యాలు వారసత్వపు వివాదాలవల్లనేమి విశాలమైన సామంత భూస్వాములలో రగులుకొన్న పట్టింపులవల్లనేమి సామ్రాజ్యాలు విచ్ఛిన్నమగుచుండెడివి. ఏ ఒక్క సమర్థుడైన చక్రవర్తి లేక రాజుచే నిర్మింపబడిన రాజ్యాలు వారసత్వపు ధోరణిద్వారా 100, 200 సంవత్సరాలకంటె హెచ్చుగా నిలుపుచేసిరిగారు అప్పటికప్పుడు అరాచకం బయలుదేరుతూండేది. ఒకేచోట ఒకేసామంత భూస్వామి పెత్తనం ఉండేదికాదు. క్రమంగా రాష్ట్ర, దేశాలమధ్య వ్యాపారం బయలుదేరినది. వ్యవసాయంకంటె దీనిలోనే హెచ్చులాభం కనిపించింది. మార్కోపోలో ఆశేవక్తుడు సామ్రాజ్య దేశాల వారికి ఖండఖండాంతరాలమధ్య ఎట్టి వ్యాపారం చేసుకొనుటకు వీలుండెనో చూపెనైను. అంతకుముందు ఆటుగ్రీకురోమను సామ్రాజ్యములు యిటు మౌర్యగుప్త కాకతీయ సామ్రాజ్యములు యీ ఖండాంతరముల మధ్య వ్యాపార సరళిని ప్రదర్శించినవి. ఈలాంటి వ్యాపారాన్ని సాగించుకోవాలంటే నౌకాకరయూగాకాక ఆపేరుకైన వర్తకులు కంపెనీలుగా ఏర్పడవలసివచ్చెను. దాని ఫలితమే వాట్సన్ ఈకంపెనీ, ఈస్టిండియా కంపెనీ, మధ్యమధ్య ఉండిన సామంతి భూస్వాములు తమతమ భాగాలలో వ్యాపారమును సాగనివ్వకుండిరి. సంతలమీద నిర్బంధాలుంచిరి. వీరికి మాటిమాటికి లంచాలుపెట్టి వర్తకులు వ్యాపారము చేయవలసివచ్చెను. ఈబాధను తప్పించుకొనుటకు ముందుగా చక్రవర్తుల రాజుల నుండి కొన్నికొన్ని గ్రామాలకు బస్తీలకు సామంత భూస్వాములనుండి స్వతంత్రం కొనుక్కొనేవారు.

ఆయాచోట్లనే వ్యాపారమును విరివిగా చేస్తుండేవారు. అవి క్రమంగా పెద్దబస్తీలయినవి. ఇచట వృత్తులు బయలుదేరినవి ఇవి వర్తకము వాణిజ్యస్థానాలు అయినవి. ఇచట కూలీలకు గిరాకి హెచ్చయినది. వర్తకుల సహాయంతో సామంత భూస్వాముల క్రిందనుండిన బానిసలు తప్పించుకొచ్చి యిచట స్వాతంత్ర్యం పొందేవారు. అయినప్పటికి సామంత భూస్వాముల బాధలు హెచ్చుచూనే ఉండెను. వీటినుండి తప్పించుకొను వర్తకులు క్రమంగా తమ సైన్యాలను నావికాదళాలను పెంచుకొన్నారు. బలవంతులై కొంచెము నీతిపరుడై ఉండినరాజును సహాయంచేసి మిగిలిన సామంత భూస్వాముల ఓడించి తద్వారా ఏకరాజ్యపాలనాన్ని తెచ్చిపెట్టుకొనుచుండెడివారు ఇందులకు సామంత భూస్వాములలో కలుగుచుండిన పరస్పర వైరాలు కూడా ఉపయోగపడుచుండెడివి.

ఇప్పటినుండి వర్తకులపెత్తనం పెరిగింది. వారి పెత్తనం ప్రజల ఆర్థిక జీవిత అభివృద్ధికి సూచకము కారణము అగుచుండెను. రాజుపెత్తనం భాయపడాలంటే ముందుగా సామంతతనము భూస్వామ్యములనుండి వదిలగొట్టాలి. ఇందులకు వారొప్పరు. ఇందులకు దృష్టాంతమే ఇంగ్లాండులో 15 వ శతాబ్దాంతమున కలిగిన దేశాంతర్గతయుద్ధాలు. మనదేశంలోని కాకతీయ సామ్రాజ్యవిచ్ఛిన్నమౌటకు. ఉదహరణ మాత్రం ఇంగ్లండులో 8 వ హెన్రీ కాలములో మనదేశములో అక్బరు కాలములో జమీందార్లను అప్పటికప్పుడు ఉండిన సామంత పెత్తనాన్ని సంపూర్ణంగా నష్టపరిచినారు. అక్కడక్కడ తమ అధికారములలో మిగిలిపోయినవారు మన దేశపు స్వదేశసంస్థానాలు వారు 1919 వరకు జర్మనీలో ఉండిన రాజులు.

తమపెత్తనాన్ని తొలగించిన రాజులకు శిస్తులు చెల్లించటానికి జమీందార్లు సులభంగా ఒప్పుకొందురు. యింగ్లండులో ఈలదాయి క్రాంవెల్ కాలంలో బయల్పడింది. జమీందార్లే గెలిచిరి గాని తమపూర్వపు సామంతత్వాన్ని పొందలేకపోయిరి. తమక్రిందవున్న పెద్దరైతులు పైకి రావటం వలన వర్తకులు మేల్కొనటవల్ల, బానిసలు అప్పటికి ఎప్పుడో స్వాతంత్ర్యం పొందుటవలన అవి మ్యాటకోలది కాలంలోనే జమీందారుల మధ్యకలిగిన వివాదాల్లో ఒక మహాసాహుకార్లతో రాజీ పడ్డది. రాజ్యానికి కావలసిన అప్పును ఇంగ్లండు బ్యాంకునుండి తీసుకున్నది. దానితో రెండవ చార్లీ నిండించుట సాధ్యమైనది. అయినను ఎటుదిరిగి ఈజమీందార్లకే రాజకీయపెత్తనం చెందియుండెను. వర్తకులకు యిదిసంతృప్తికరంకాదు. సంఘమునకు వారిఆవశ్యకత త్వరితగతి పెరుగుచుండెను. 1688 లో నిర్మింపబడిన ప్రజలహక్కుల శాసనం వారిఆర్థిక అభివృద్ధికి తోడ్పడిందిగాని అదియే వారిరాజకీయ అధికారపు తృష్ణను బలమిచ్చినది అయినను 1649 లో రౌండుల జమీందారులు రాజును పడగొట్టుటానికి పెద్దరైతుల సహాయమును పొందవలసివచ్చినో అటుల సంఘాలనుపట్టుకొని స్వరాజ్యసంపాదనలో భాగంపొంది తద్వారా స్వంతలో తమకు అర్హమైన పెత్తనం పొందాలని ప్రచారం చేసెదర్పుడో?

అమెరికా సంయుక్త రాష్ట్రములలో న్యూహాంప్షైరునందు ఒకనికి వుండే గొర్రెలమందలో 100 కి 70 గొర్రెలకు రెండేసి గొర్రెపిల్లలు పుట్టెను

* * *

గ్రామోద్యోగులకు ముఖ్యమగు ప్రకటన.

కాశీమర్తి లక్ష్మీనరసింహంగారిచే రచింపబడిన గ్రామమునసబు పరీక్షాదర్శిని పుస్తకములు 1938 సం॥ నూతనమార్పు.

దొరకువారు:—

B. L. N. & Co.,

ప్రొప్రయిటరు:- కాశీమర్తి శేషమ్మగారు.

అరండేలు పేట, గుంటూరు.

మరి:- పై పుస్తకములు మరిచ్చటను దొరకగలవు.



ముఖ్యముగా బిడ్డలకు
డోంగ్రే
గారి
బాలామృతము

శ్రీమతి భారతీదేవిగారు.



తే 24 వ తారీఖున రాయలసీమ రైతుమహాసభకు అధ్యక్షత వహించిరి.

కాంగ్రెసు - రైతుసంఘములు

ఆంధ్రపత్రిక ఆరోపణలకు సమాధానములు

కే. వి. రామకృష్ణాగారు, ఎం. ఎ., బి. యల్.

రీసెటిల్‌మెంటు ఆందోళనకు పూర్వము కాంగ్రెస్‌వారే వివిధపార్టీలవారితోడి రైతుసంఘముల నేర్పాటుచేసిరి. రైతే భారతభూమికి జీవమని తెల్పిరి. ఈరైతుసంఘముల ఆందోళన ఫలితంగా అప్పటిశాసన సభలలోని కాంగ్రెస్‌పార్టీ కృషివల్ల గవర్నమెంటువారొక కమిటీని నియమించిరి. ఆకమిటీకి శ్రీ ఆచార్యరంగాగారు కార్యదర్శిగా నుండిరి. కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులు, యితర పార్టీసభ్యులు ఆకమిటీ రిపోర్టునుబట్టియైన్నా, రీసెటిల్‌మెంటు ప్రకారము హెచ్చించిన పన్నులభారము అమలులోనికిరాలేదు. ఈవిషయములో కాంగ్రెసునకు రైతుసంఘాలండగానిలచి, కాంగ్రెసు ఉద్యమానికి బలము చేకూర్చెనన్నది భారతీయులు మరువరకండి. కాంగ్రెస్‌యొక్క రాజకీయ స్వాతంత్ర్య ఆశయాలకంటే, రైతు, కూలీల ఆర్థిక స్వాతంత్ర్యాశయాలు యింకొక మెట్టెక్కువ ఘాటుపడుకొండి.

హెచ్చుపన్నులను చెల్లింపనక్కరలేదని రైతుసంఘములకు కాంగ్రెస్‌చేసిన హెచ్చరికలో రైతు సంఘాలతరఫున వనవాయకులు రైతులను పోరిరి. [illegible] అప్పటినుండి మరెన్నిరో త్యాగముల గావించిరి. బాధలను సహించిరి. ఇవన్ని యెరుగుదురు కాంగ్రెస్ పార్టీవారు. మితవాదులు- మంత్రులుగా ఇల్లి నంతమాత్రాన్నే, తమకు కాంగ్రెస్‌లో మెజార్టీ ఉన్నంతమాత్రాన్నే రైతుసంఘములవారి కార్యకర్తలను [illegible] భరించలేక వీటిపై ధ్వజమెత్తుటను సమంజసముగాదు. భారత స్వాతంత్ర్యానికి భిన్నంగా ముస్లింలీగ్ జెండాలను జాతీయజెండాలో సమానంగా ఎగిరించాలని ముస్లిం సోదరుల పట్టుదలకు ఉక్కిరిబిక్కిరి యవుతుండా ఊరకుండు మితవాదులు, జాతీయ పతాకమును మించదెగించి కనుపరి రైతుజెండాల నెగిరించగా, కాంగ్రెస్‌కు లోబడి సామ్రాజ్యతత్వ నిర్మూలనమునకు, భారత స్వాతంత్ర్యమునకును, రైతుల కూలీల ఆర్థికాభివృద్ధికిని, నిరంతరం ప్రబలప్రయత్న మొనర్చుచు, గత 50 వత్సరములలో గలగని జాతీయ సంచలనము, యీ నాలుగైదు వత్సరములలోనే ప్రజాబాహుళ్యమునందు, గ్రామములందు సహా రైతు కూలీ సంఘాల నాయకులు ప్రయత్నించినమాట మరువకూడదు. హరిపుర కాంగ్రెస్‌లో సహా రైతు కూలీ సంఘాలుండాలని తెలుపు, రైతులు మేల్కొనాలని, మితవాదుల నెదిరించాలని, వారి అవకతవక చర్యల ప్రతిఘటించుచు, ఆర్థిక స్వాతంత్ర్యమునకై పోరాడవలెనని యీ సమయంలో కాంగ్రెస్ ఆజ్ఞను సహా నుల్లంఘించి, యీ జిల్లా దేవరంబు రైతుసంఘములపై దాడి [illegible] లకంగా జాతియైక్యతకు భంగము కలిగించునో, తెల్పినచో, గత నాయకత్వమునకు కదవటి గోజులను భీతివలన కలుగు స్వార్థతయే పాత కులవాదివరలేమ. ఈలాటి చర్యలు కాంగ్రెసుకు పలువిరోధుల నేర్పరచి, స్వాతంత్ర్యపు టాశలు దూరము చేయును. శ్రీ రంగాగారు లేక రంగాగారి రైతోద్యమము కాంగ్రెసువిరోధమని భిన్నంగా ప్రవర్తించు [illegible] మాకాని ఎవరంతవారు [illegible] దలకు విమర్శలకులోనైన జాతీయ స్వాతంత్ర్యానికి ద్రోహమొనర్చిన వారగుదురు [illegible] వారిఅవచయులకు వాపుని హెచ్చరిక.

ఆంధ్ర రైతాంగ విద్యాలయము.

తే 30 వ తారీఖు సాయంత్రం ఆంధ్రరైతాంగ విద్యాలయమునకు శ్రీయుత టి. యన్. రామకృష్ణారెడ్డిగారు యం. యల్. ఎ. [illegible], యం. అనంతశయనమయ్యంగారు యం. యల్. ఎ., సుందరరాజయ్యంగార్, ఆర్. వి. సుదర్శనశర్మగారు, యితర జిల్లాలోత్తమ మెంబర్లును పాఠశాలకువచ్చిరి.

అనంతశయనయ్యంగారు శిస్తు విధానముల మీదను, క్రిమినల్ ఆక్టుమీదను, సుందరరాజయ్యంగారు ప్రస్తుత కాంగ్రెస్ అవకతవక చర్యల మీదను సామ్యవాదము మీదను ఉపన్యసించిరి.

—స్వ. విలేఖరి.

అటవీ పరిపాలన

(మొదటి పేజీ తరువాయి.)

[illegible]గా పుపయోగిస్తారు. మొదలు పూర్వము కంట్రాక్టరు యివ్వాళ్ళుడు శేసెను కన్నైరాలను, అమ్ముకొనియూ, చింతపండును బూడిదలో కలుపుకొని తిని జీవించేవారు. కంట్రాక్టరు యివ్వడంవల్ల అటువంటి జీవనోపాయాలు లేక, వారిని దోచుకోవడానికి పునికాల్పుయున్నది. ఈ విధంగా తెల్పుకొని, అమ్ముకొంటే జీవనము చాలీ చాలక జరుగుతుంది. అటువంటప్పుడు, కంట్రాక్టరుకు యనుము చెల్లించి అమ్ముకుంటే కూలి సాదా గిట్టదని చెప్పవలసివుంటుంది. ఇవి, అడవి జాతులకూ, అడవుల సమీపమునవున్న తోటతుత్తరాను కులములవారికీ, పరిస్థితి జీవించు వారి జీవనోపాయాలకొక పెద్దదెబ్బ.

కాబట్టి ఈదిల్లావ ఫలసాయాన్ని కంట్రాక్టు ఇవ్వకుండా, వీరలకు వదిలివేసినచో, వారి జీవనము గడచును.

విడుదల
సిద్ధమగుచున్నది



పేర్కొనగా వలయునే? ఫిల్ము డైరెక్టరు
కోటి ప్రజ్ఞలవాడు గూడవల్లి
చెప్పగావలెనే? మ్యూజికలు డైరెక్టరు
సిద్ధగాతుడు నరసింహారావు
అడుగంగవలెనే? ఆయా పాత్రధారులు
రవలురాల్ [illegible] స్వరాలవారు
ఎఱిగింపవలెనే? సౌండు రికార్డు ఫోటోగ్రఫీ
దక్షులు విశ్వనాథమును బోసు
కథను నుడువంగవలెనే? యా గాంధి మోతో
గోరు సస్పృశ్యతాసి విదారణంబు
ఇంక నిది విశ్వదానకే యంకితంబు
మాన్యులకు నెల్లనెల్ల మా 'మాలపిల్ల'

(మాలపిల్ల ఫిలిం షూటింగు దర్శించి
మాధవపెద్ది సుందరరామ
శాస్త్రిగారు ఆశువుగా
చెప్పిన పద్యమిది)

దర్శకుడు: గూడవల్లి రామబ్రహ్మం

సారథి ఫిలిమ్సు

For Booking Apply to:—
SARASWATI TALKIES LTD., BEZWADA.

చందాదారులకు

1. కాలీ కాటాగా చందాదారుల్లో నిమిత్తం మా యేజంటు పురిటి ఆదెయ్యగార్ని ఒంగోలు తాలూకాకు ఆర్. రామసింగును పంపుతున్నాము కాన చందాదార్లు తమ చందాలను వారివశంగా యివ్వగలరు.

2. చందాదారులు వుత్తర ప్రత్యుత్తరములకు తమ చందానంబరును తప్పనిసరిగా తెలుపవలెను.

3. చందాదారుల చందాలు పూర్తియగుటతోడనే క్రొత్త సంవత్సరం చందాలకు వి. పీలు పంపుచుంటున్నాము. దయయుంచి వి. పీ. లు తప్పక స్వీకరించ ప్రార్థన.

—మేనేజరు.

జమీన్ రైతు

3—6—38.

ఆంధ్రులకు పరీక్షాసమయం.

కాంగ్రెసు అధ్యక్షుడు సుభాసు చంద్రబోసుగారు ఆంధ్రరాష్ట్రము కొరకు రాయబారము ఇంగ్లండుకు వెడలుటగాని, విజ్ఞప్తులతో బ్రిటిష్ ప్రభుత్వమును ఆశ్రయించుటగాని జరుగకూడదని కాంగ్రెసు అభిప్రాయమును వెలిబుచ్చి నప్పటినుండియు ఆంధ్రలోకమంతయు వుడుకెత్తినటుల యున్నది. వీరి ప్రకటనకు విమర్శలు పరంపరలుగ బయలు దేరుచున్నవి.

కాంగ్రెసువారు భాషా ప్రయుక్త రాష్ట్రములను అంగీకరించి యుండిరి. ఆ తీర్మానమునే ఆచరణకు గొనివచ్చుటకు కార్య సాధనములు గావించుటలో అడ్డంకు లెంటకో?

ఆందోళన వుండినను లేకున్నను అధికారము వచ్చినపుడు కాంగ్రెసు తన తీర్మానమును అమలుపరచి రాష్ట్రవిభజన చేయుననియు, ఉలోపల ఆంధ్రులే తమ మనస్సును మార్చుకొనిన చేయగలదేమియు లేదని బోసుగారనిరి. దీని బట్టిచూడ ఆంధ్రరాష్ట్రప్రశ్న ముందుకు నెట్టినచో ఆంధ్రుల వుత్సాహము సడలి పట్టుదల వీడుదురని వీరి యూహాయా?

మద్రాసు శాసనసభయందు రాష్ట్రవిభజన తీర్మానము గావింపబడెను. ఆతీర్మానము యేమైనటులు? కేవలం కళ్ళకద్దు తుడుచుట కేనా? ఆతీర్మానము గావింపబడుచుండునపుడు ఎందుకు ఆక్షేపణ చేసియుండలేదో? సి. ఆర్. రెడ్డిగారు తెలిపినటుల ఆకలిగొన్న పాలకై అక్రందన మొనర్చుచుండు శిశువునకు రబ్బరు నిప్పులుగ నోటపెట్టి ఓదార్చునటుల, ప్రత్యేక రాష్ట్రముకొరకు అక్రందన మొనర్చుచున్న ఆంధ్రనకు వుల నోదార్చుటకుగాను యీ తీర్మానమను ఆలిండియా నిప్పలుగ పరిణమించినటులున్నది.

రాష్ట్రవిభజన సత్వరముగ సిద్ధింపవలెనన్నచో శాసనసభలయందు ఆంధ్రులు ఆంధ్రముల్లోనే కార్యక్రమము నడిపించినచో, యిందువలన అనర్థములు వాటిల్లి సెక్రెటరి ఆఫ్ స్టేటు రాష్ట్రవిభజనను అంగీకరించునని సూచించిరి. ఈ సలహా అనుసరణీయముగనే యున్నది. ఇకముందు ఆంధ్రసభ్యులు ఆంధ్రమున తప్ప యితరభాషలందు మాటలాడమని ప్రతిజ్ఞ తీయవలసిన కాల మాసన్నమైనది.

రాష్ట్రవిభజన లేనందువలన ఆంధ్రులకు అనేకవిధముల కష్టము కల్గుచున్నది. బోసుగారు యెదో చెప్పినారని ఆంధ్రులు తమ పట్టుదలను ఆందోళనను వీడకూడదు. ఇది వారికి పరీక్షాసమయము. కాంగ్రెసు వర్కింగుకమిటీ వారు తమకోర్కెను అంగీకరించునటుల ఎన్నిమారో రెట్లు తీవ్రకృషి సలుపవలసియున్నది. ఆంధ్రయువకులు తమశక్తిని యీ సమయమున చూపెట్టెదరుగాక.

జాతీయతకు ప్రత్యేక రాష్ట్రము అవసరము.

అమృతబజారు పత్రిక అభిప్రాయం

కలకత్తానుండి ప్రచురింపబడు జాతీయ దినపత్రికయగు అమృతబజారు భాషాప్రయుక్త రాష్ట్రములను శీర్షికతో ప్రకటించిన సంపాదకీయ వ్యాఖ్యయందు యిటుల తెలిపెను:—

ప్రస్తుతమున్న రాష్ట్రములు, భారతజాతీయతా ప్రధాన సూత్రమంతగా పర్గము చేసికొనని విదేశ పాలకులు తమ పరిపాలనాను గుణముగా చేసికొన్న విభజన ప్రకారము నిర్మింపబడినవి. బ్రిటిషు అధికారము లోనికి వచ్చిన భారతదేశ ఖండికలను ఒకటొకటియే, కలుపుకొనుచు వచ్చిరి. కాని ప్రత్యేక భాష, విజ్ఞానము మొదలైనవి పాటింపక తమ గవర్నరులకు లెప్టనెంటు గవర్నరులకు అనుకూలముగా కలగా పులగము చేసిరి. భారత దేశము, ఎల్లకాలము బ్రిటిషువారి కనుసన్నలలోనే వుండు నట్లే పాలింపబడుచుండు వీలులేదు. రాష్ట్ర ముపరిపాలన ప్రకృతి సిద్ధము సాంప్రదాయకమైన పద్ధతులతో ఏర్పాటు చేయవలసిన సమయము ఆసన్నమయినది. ఈ కాలంలో రాష్ట్రీయ దురభిమానము పోటీలు అను మాటలు వినబడుచున్నవి. కొందరు ఇది జాతీయతా పాలసీలకు వ్యతిరేకమని తలతురు. ఐక్యతాదృష్టితో చూచిన తెలెను చున్నారు అట్టివారు, మహారాష్ట్రులు తలకు మద్రాసు లోకల్ మెడికల్ కాలేజి, బెంగాలు గుండె కాయకు కొన్ని హిందుస్థాన్ పాట్లో శక్తి, భారత జాతీయ సమైక్యత నిర్మించుచున్నా మనుకొనుచున్నారు. భారతీయులై యుండి, ఏదో ఒక రాష్ట్రమునకు చెందక, బెంగాలీగాక, హిందుస్థానీగాక, గుజరాతీగాక, మహారాష్ట్రుడుగాక, ఆంధ్రుడుగాక అరవవాడుగాక, ఓఢ్రుడుగాక సింధీయుడుగాక, అస్సామీగాక కన్నడిగాక, కుటిలతనందని తేవడిమైనవో ఎందులకు కొఱగాకపోవును; అట్టివారు, రాజకీయ వాదులకై నిఘంటువులలో తప్ప మరెచ్చటను ఉండరు. వాస్తవజగత్తులో అట్టివారు ఉండనే ఉండరు.

హిందీ నిర్బంధ ప్రతిఘటన.

నిరశనదీక్ష.

కుంభకోణము వాస్తవ్యుడు పొన్నుస్వామి ప్రధానమంత్రి యింటియెదుట నిరశనదీక్ష బూనియున్నాడు. భార్య పిల్లలుకూడ నిరశన పూనెదరట.

1-వ తేదీన 300 మంది ప్రధానమంత్రియెదుట ప్రదర్శనము జరుపదలచిరి. పోలీసువారిని పంపివేసిరి. పొన్నుస్వామి మెడలో అపరకాంతము హిందీని ప్రతిఘటించి, నిరశనదీక్ష సాగించెదనని అట్ట కట్టుకొనబడియుండెను.

సత్యాగ్రహ శిబిరము.

మద్రాసు త్యాగరాజ నగరమందు 31 తేదీన సర్. కె. వి. రెడ్డినాయుడుగారి అధ్యక్షత న హిందీ ప్రతికూల మహాసభ జరిగెను. హిందీనిర్బంధమును అరికట్టుటకు సత్యాగ్రహశిబిరము ఏర్పాటు చేయబడెను. 30 మంది సత్యాగ్రహులు అపుడే చేరిరని తెలియుచున్నది. ప్రతిదినము నగరమునందలి ప్రాంతములలోను బహిరంగసభలు జరుగుచున్నవి.

గుంటూరుజిల్లా విరాళములు.

బళ్లారి క్షామ నివారణ నిధికి రు 200 లు, ఉన్నవ లక్ష్మీనారాయణ దంపతులవారి శారదా నికేతనమునకు రు 1500 లు, మంతెనవారిపాలెం ఆర్థిక రాజకీయ పాఠశాలకు ప్రభుత్వమువారి అనుమతితో రు 200 లు యివ్వవలెనని 6 తేదీ సమావేశంలో తీర్మానింపబడెను.

సింధు నిరుద్యోగ యువకులు.

సింధులోని నిరుద్యోగ యువకులు తమకష్టములను ప్రధానమంత్రికి తెలుపుకొనుటకు ఈనెల 8 తేదీ అసెంబ్లీభవనమునకు ఒక ఊరేగింపుగా వెళ్లెదరు.

భోపాలు సంస్థానంలో నిర్బంధాలు.

భారతీయ సంస్థాన ప్రజల కష్టముల గురించి జవహర్‌లాల్ నెహ్రూగారు ఆలహాబాదులో తెలుపుచు భోపాలు సంస్థానం గురించి యిటుల తెలిపిరి:-

ఎట్టి రాజకీయ ఆందోళన జరుపరాదు. పౌరస్వేచ్ఛ వాక్కులకు రక్షణలేదు. ధరావతులు కోరినందున అనేక ముద్రణాలయాల పని చాలించినవి. సంస్థానమునందలి నిర్బంధములగురించిన విషయాలు ప్రకటింపబడినవని తెలిసిన పత్రికలను సంస్థానములోనికి రానీయరు. మసీదులలోకాని దేవాలయములలోకాని బహిరంగసభలు చేయకూడదు. వీటికి ముందుగ సి. ఐ. డి. మెజిస్ట్రీటు అనుమతి పొందవలెను. రాజకీయ సమావేశమాన్ప ఖానె ఆరెస్టు నిరాకరింపబడును. బయటనుండి వచ్చు పుస్తకములు ఎక్కువగ సెన్సారు చేయబడి సంస్థానములోనికి రానీయబడవు.

ఇతర సంస్థానములలో కూడ యిట్టివిధముగ నుండునటులే ఏ సందియము లేదు.

పదవీస్వీకారంవలని లాభాలు.

కాంగ్రెసు అధికారమును స్వీకరించినందువలన కాంగ్రెసు అధికారము హెచ్చైనదియు కాంగ్రెస్ ప్రతిష్ఠ ఎక్కువాయెననియు కాంగ్రెసు పలుకుబడి విస్తరించెననియు ప్రజాసామాన్యమునకెంతో కరమైన చట్టములు గావించుటకు అవకాశము కలిగెననియు జవహర్‌లాల్ గారు పూనాలో తెలిపిరి.

వివాహ కట్నములు.

కృష్ణాజిల్లా రైతుసంఘము.

కృష్ణాజిల్లా రైతుసంఘమునకు తే 12-5-38 దీన జరిగిన క్రింది వివాహ సమయములందు ఆయాశేర్ల కదుముగా తెల్పబడిన కట్నములు యివ్వబడినవి. జిల్లారైతు సంఘముపక్షమున ఆయా కట్నములను కృతజ్ఞతతో స్వీకరించుచున్నాము.

శ్రీ కోనేరు నాగయ్య, కమలాంబగార్ల వివాహ సందర్భమున రు 20-0-0 లు.

శ్రీ కాజ మల్లేశ్వరరావు, అనసూర్యావతిగార్ల వివాహ సందర్భమున రు 8-0-0 లు.

శ్రీ అట్లూరి వెంకటాద్రికృష్ణారావుగారి వివాహ సందర్భమున రు 6-0-0 లు.

సుంకర సూర్యనారాయణ,
ప్రధాన కార్యదర్శి.

అయ్యదేవర కాళేశ్వరరావుగారి కాలు విరిగినది.

31 తేది బెజవాడలో యింటికర్ద మెట్లకర్ద కాలుజారి పడుటచే రెండవ కాలుమీద ఎముక విరిగినది. స్పృహతప్పి పడిపోయిరి. డాక్టర్లువచ్చి చికిత్స చేసినమీదట స్పృహవచ్చెను.

బెజవాడ ఛైర్మెను.

బెజవాడ మునిసిపాలిటీకి సి. రాజగోపాలాచారిగారు ఏకగ్రీవంగా ఛైర్మెనుగ ఎన్నుకొనబడిరి.

ఆంధ్రరాష్ట్రసిద్ధికి పట్టాభిగారి సలహా

ఆంధ్రరాష్ట్ర సిద్ధికై శాసనసభా కార్యక్రమంలో ఉత్తర ప్రత్యుత్తరము లన్నియు తెలుగులోనే జరుపవలయునని ఆంధ్రులు బలవంతపెట్టిన దీనివలన చాల అనర్థములు కలిగి, గత్యంతరము లేక సెక్రెటరి ఆఫ్ స్టేట్ ఆంధ్రులకోర్కెను తప్పక తీర్చును అని డాక్టరు పట్టాభి సీతారామయ్య గారు తెలుపుచున్నారు.

కాంగ్రెసువారు దౌర్జన్యము చేయగూడదు.

కాంగ్రెసువారు స్వరాజ్యముకొరకు అహింసా విధానము నవలంబించియున్నారు గాన ఎంత ప్రబలమగు కోపమునకులోనైనను కాంగ్రెసు వర్కరులు దౌర్జన్యము నొనరింపకూడదనియు, దౌర్జన్యమునొనరించినట్లు రుజువైనచో వారి విషయమున నిష్కర్షగా తగిన చర్య జరుపబడుననియు సుభాసు చంద్రబోసుగారు జబ్బల్పూరు కాంగ్రెసు వర్కరుల సభలో తెల్పిరి.

వేటు బాపయ్యగారు జైలుకు వెళ్లుట

పశ్చిమ కృష్ణజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు వేటు బాపయ్యగారు కోర్టు ధిక్కారనేరము క్రింద రు 300 లు జరిమానా విధింపబడెను. జరిమానా చెల్లింపనందున 31 తేదీన కోర్టువారికి తెలిపి ఒకనెల సదిజైలు అనుభవించుటకు సిద్ధపడెను. "ఏ" క్లాసు యివ్వబడెను.

ఋణ నివారణ చట్టము.

మదరాసు శాసనసభ కాంగ్రెసు పక్ష ప్రకటన.

చట్టముయొక్క ఉద్దేశ్యము.

ఋణగ్రస్థులైన రైతుల ఋణభారమును తగ్గించి వారికి సహాయము గావించవలెనే ఈ చట్టముయొక్క ఉద్దేశ్యము. ఈ ఉద్దేశ్యమును సాధించుటకు మూడు విధములు.

1. ఇపుడు చెల్లించవలసిన అప్పులను తగ్గించుట.

2. ముందుచేయబడు అప్పులకు వడ్డీరేటును తగ్గించుట.

3. జమీందారులకు, జన్మీలకు ఇతర భూస్వాములకు వ్యవసాయదారులు శిస్తుక్రింద బాకీ పడియున్న మొత్తములను రద్దుచేయుట.

4. అప్పులను తగ్గించుట.

రైతులఅప్పులు రెండువిధములుగా విభజింపబడినవి. 1. 1932 అక్టోబరు 1-వ తేదికి ముందుచేయబడిన అప్పులు. 2. ఆతేదీనాడు గాని, అటు తర్వాతగాని చేయబడిన అప్పులు. ఈరెండువిధములైన అప్పులకు ఒక్కొక్కదానికి వేరువేరు రీతిగా సహాయము నిర్ణయింపబడినది.

1932 అక్టోబరు 1-వ తేదికిముందు చేయబడిన అప్పులు.

1. ఇట్టి అప్పులమీద 1937 అక్టోబరు 1-వ తేది వరకు పెరిగిన యావత్తువడ్డి రద్దగుచున్నది అసలు మొత్తముగాని, లేక అందుకుగాను ఇచ్చిన చెల్లుపోగా, మిగత అసలు మొత్తమును మాత్రము చెల్లించవలెను.

2. వడ్డీ క్రిందగాని, అసలు క్రిందగాని, ఈ రెండిటి క్రిందగాని చెల్లించిన మొత్తము, అసలు బాకీ మొత్తమునకు రెండింతలు అయినఎడల, బాకీ యావత్తు తీరును.

3. ఇంతవరకు చెల్లించిన మొత్తము అసలుకు రెండింతలు కాకపోయినను, అసలుకన్న ఎక్కువగా యుండినచో, అది అసలుకు రెండింతలగుటకు ఎంత కొరవడియున్నదో, ఆ కొరవమొత్తముగాని, అసలుకంటె ఎంత తక్కువగానున్నదో ఆ కొరవ మొత్తముగాని—ఈ రెంటిలో ఏది తక్కువో, దానిమాత్రమే చెల్లించిన చాలును.

4. క్రొత్తఅప్పు పత్రములు వ్రాసి ఇయ్యబడినను, మొట్టమొదట తీసుకొనబడిన అసలు మొత్తమును, అటు పిమ్మట అసలుగా తీసుకొనబడిన మొత్తములను, అసలుగా పరిగణింపబడును.

1932 అక్టోబరు 1 వ తేది తరువాత తీసుకొన్న అప్పులు.

ఈ అప్పుల విషయములో, అసలు మొత్తముగాని, దానిలో ఇంకను బాకీగా నిలచియున్న భాగముగాని తగ్గింపబడదు. దానిని చెల్లించియే తీరవలెను. అయితే, అసలు మీద ఏడాదికి నూటికి 5 వంతున మాత్రమే వడ్డి చెల్లించవలెను. ఇంతవరకు వడ్డీగాను చెల్లింపబడిన అన్ని పద్దులు నూటికి ఏడాదికి 5 ప్రకారము లెక్కచేయగా, కొరవ యున్న మొత్తము మాత్రము చెల్లించవలెను.

ఇకముందు అప్పులకు వడ్డి రేటు

1938 మార్చి 22 వ తేదీ తరువాత రైతుల కియ్యబడు అప్పులమీద వడ్డీధర ఏడాదికి నూటికి 6¼ కన్న ఎక్కువ యుండరాదు. అనగా ఒక రూపాయకు నెలకు ఒక దమ్మిడీ, లేక ఏడాదికి రూపాయకు ఒక అణాకుమించి వడ్డి రేటు యుండకూడదు.

4. చట్టమువల్ల ఎవరు లాభమును పొందవచ్చును.

మునిసిపాలిటీలు, కంటోన్మెంటులు కాకుండ తక్కిన ఇతర ప్రదేశములలో భూమినికలిగి, దానిని అమ్మ దానికి హక్కుకలిగినవారు ఈ చట్టములోని లాభమును పొందుదురు. జమీందార్ల క్రిందను ఇనాందార్ల క్రిందను, రైతులుగాగాని సాగుబడిదార్లుగాగాని యున్నవారును; మలబారులో జన్మీలక్రింద, కానంజార్లు కుడి కానంజార్లు వెరుమ్పట్టందార్లుగా యున్నవారును; కౌలుదారులను, వీరిక్రింద కవులుదారులుగా యున్నవారు, ఈ చట్టముయొక్క లాభములను పొందవచ్చును.

అయితే గొప్ప జమీందార్లకు, జన్మీలకు, ఇనాందార్లకు ఈచట్టము అనువర్తించదు. ఏడాదికి 500 రూపాయలకన్న ఎక్కువ పేష్కష్ చెల్లించు జమీందారునకు, 300 రూపాయలకన్న ఎక్కువ శిస్తును ప్రభుత్వమునకు చెల్లించు జన్మికి, 100 రూపాయలకన్న ఎక్కువగా ప్రభుత్వమునకు క్విటురెంటుగానో జోడీగానో చెల్లించు ఇనాందారునికి, ఈచట్టము వర్తించదు.

రైతువారీ పట్టాదారులు మాత్రము, ఎంత శిస్తును చెల్లించు వారైననుసరే, ఈచట్టముయొక్క లాభములను పొందుదురు.

కోర్టువారిచే ప్రకటింపబడిన ప్రకారము దివాలా తీసిన రైతులకుకూడ, వారిఆస్తులు అమ్మివేయబడి క్రయధనము ఋణదాతలకు పంపకము కానిచో, ఈచట్టము వర్తించును.

ఎవరికి ఈచట్టమువల్ల లాభము లేదు?

1. 1936-37 సంవత్సరములోగాని, 1937-38 సం॥లో గాని ఆదాయపు పన్ను విధింపబడినవారును.

2. మ్యునిసిపాలిటి, కంటోన్మెంటు, గతయూనియను పంచాయతీల ప్రదేశములలో 6 నెలలకు 300 రూపాయలకన్న ఎక్కువ సంపాదనకలిగి వృత్తి పన్ను విధింపబడినవారును, ఏటా 600 రూపాయలకన్న ఎక్కువబాడుగ విలువగల ఇల్లు గాని భూమిగాని కలవారికి ఈచట్టము వర్తించదు.

కొన్నిఅప్పులకు ఈచట్టము వర్తించదు.

ఈ క్రింది విధములైన అప్పు మొత్తములు తగ్గవు. వీటిని పూర్తిగా చెల్లించవలసినదే!

(1) స్వాధీనపు తనఖా (వడ్డి భోగ్యము) కలిగి వడ్డీ నిర్ణయములేని బాకీ మొత్తములు;

(2) స్థిరాస్తి అమ్మకమైన ఎడల దాని కియ్యవలసిన క్రయమొత్తము కొంత చెల్లించిన ఎడల నిలువ మొత్తము;

